
అష్టలక్ష్మి ఆలయంలో పాల్గొన్న భక్తులు


అష్టలక్ష్మి ఆలయంలో.. స్వామివారి తాళిబొట్టును చూపిస్తున్న ఆలయ ప్రధాన అర్చకుడు


కర్మన్‌ఘాట్‌లో తలంబ్రాలు తీసుకెళ్తున్న ఆలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి దంపతులు

రమణీయం..సీతారాముల కల్యాణం


పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి తదితరులు


మన్సూరాబాద్ సాయిబాబా గుడి వద్ద... ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి

ఎల్బీనగర్ / మలక్‌పేట నియోజకవర్గాల పరిధిలో బుధవారం శ్రీరామ నవమిని వైభవంగా జరుపుకున్నారు. కాలనీలు, బస్తీల్లోని రామాలయాలు, ఆంజనేయ ఆలయాలతో పాటు ఇతర ఆలయాల్లో ఆలయ కమిటీలు, కాలనీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులతో ఆలయాలకు తరలివచ్చి పూజలు చేశారు. భక్తుల జై శ్రీరామ్ నినాదాలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. అభిజిత్ లగ్నంలో సీతారాముల కల్యాణాన్ని వేదపండితుల మంత్రోశ్చరణల మధ్య కనుల పండువగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు రాములోరి కల్యాణాన్ని తిలకించి తరించారు. కల్యాణం అనంతరం ఆలయ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

– ఎల్బీనగర్, మలక్‌జోన్ల బృందం


చంద్రపురి సంక్షేమ సంఘం సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి


ఉప్పరిగూడలోని రామాలయానికి మాదన్నపేట పోలీసుల తరఫున పట్టువస్త్రాలు తీసుకొస్తున్న సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ జానకి,ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, దాసు


సరస్వతినగర్‌లో.. కాలనీ అధ్యక్షుడు సుర్వి పాండుగౌడ్, ప్రధాన కార్యదర్శి వేమన్‌రెడ్డి


ఓల్డ్‌మలక్‌పేట వేంకటేశ్వరస్వామి ఆలయంలో...


దిల్‌సుఖ్‌నగర్ మారుతి మందిర్‌లో


గడ్డిఅన్నారం ఆంజనేయ ఆలయంలో గౌడ సంఘం నేతలు


లింగోజిగూడలో... కాంగ్రెస్ జీహెచ్‌ఎంసీ ఫ్లోర్‌లీడర్ దర్పెల్లి రాజశేఖర్‌రెడ్డి


రాములోరి వేషధారణలో చిన్నారి


మలక్‌పేట బీబ్లాక్ క్వార్టర్స్‌లో ..


కల్యాణోత్సవానికి ముత్యాల తలంబ్రాలు తీసుకెళ్తున్న ఈటల జమున, కార్పొరేటర్ నర్సింహారెడ్డి దంపతులు


కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయస్వామి దేవాలయం వద్ద సీతారాముల కళ్యాణ మహోత్సవం


గుర్రంగూడ గడ్డం ఎన్‌క్లేవ్‌లో..


ఎల్బీనగర్ చౌరస్తాలో సీతారాముల విగ్రహాల ఊరేగింపులో.. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి దంపతులు, బీఆర్‌ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి దంపతులు


కర్మన్‌ఘాట్ ఆంజనేయ ఆలయంలో చంపాపేట కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డి


ఎల్‌బీనగర్ ప్రసన్నాంజనేయ ఆలయ ప్రాంగణంలోని బాబా గుడి వద్ద...


సైదాబాద్‌లో వేడుకల్లో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, మంజులారెడ్డి


వేడుకల్లో రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి


వనస్థలిపురం రామగిరి క్షేత్రంలో.. కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి


మధురానగర్‌కాలనీలో.. టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి


బీఎన్‌రెడ్డినగర్ ఎస్కేడీనగర్‌లో.. కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

బీజేపీ అనుబంధ సంఘాల నూతన కమిటీల ఎన్నిక



నాగోలు: బీజేపీ నాగోలు డివిజన్ బీజేపీ అనుబంధ సంఘాల నూతన కమిటీ అధ్యక్షులను బీజేపీ అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, నాగోలు డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణాసురేంద్రనాథ్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం ఎన్నుకున్నారు. బీజేపీ యువ మోర్చా నాగోలు డివిజన్ అధ్యక్షుడిగా పంకరి మనోజ్, ప్రధాన కార్యదర్శిగా కొశిరెడ్డి ప్రీతంరెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలిగా రాధిక దామరాజు, ప్రధాన కార్యదర్శి ఉప్పు కవితలను ఎంపిక చేసి వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ, బీజేపీ బలోపేతం కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి బహుమతిగా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నాగోలు డివిజన్ బీజేపీ అధ్యక్షుడు బద్దం బాలకృష్ణగౌడ్, మహిళ నాయకులు నూకల పద్మారెడ్డి, లయ కాలం శెట్టి, కేసిరెడ్డి పద్మారెడ్డి, నాయకులు చంద్రశేఖర్‌గుప్తా, రాముగౌడ్, అమర్, నరేందర్ పటేల్ పాల్గొన్నారు.

కార్పెంటర్స్ అసోసియేషన్ చలివేంద్రం ప్రారంభం



వనస్థలిపురం: వనస్థలి కార్పెంటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం వనస్థలిపురం రెడ్ వాటర్ ట్యాంక్ కూడలి వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాటసారులకు మజ్జిగ, మంచి నీటిని పంపిణీ చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ, వేసవి కాలంలో బాటసారుల దప్పిక తీర్చేందుకు గత కొన్నేళ్లుగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అసోసియేషన్ కార్యదర్శి వి.రామకృష్ణ, కోశాధికారి బీటీ ప్రసాద్, ఆర్గనైజర్ వేముల జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

చోరీలకు పాల్పడుతున్న పాతనేరస్తుడి అరెస్టు


స్వాధీనం చేసుకున్న పుస్తెలతాడు

హస్తినాపురం: ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళలను టార్గెట్ చేసుకొని గొలుసు దొంగతనాలకు పాల్పడుతున్న పాతనేరస్తుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన సంఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బుధవారం ఎన్‌జీఓస్ కాలనీలో అనుమానాస్పదంగా తిరుగుతున్న సాహెబ్‌నగర్ వీకర్‌సెక్షన్ కాలనీకి చెందిన గోనుగుండ్ల రాజేశ్(25)ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా పాతనేరస్తుడిని తేలింది. ఈనెల 14వ తేదీ తెల్లవారు జామున సచివాలయనగర్ కాలనీలో మంగిశెట్టి భాగలక్ష్మి ఇంటిలో ఒంటరిగా నిద్రిస్తుండగా కిటికీలోంచి చెయ్యి పెట్టి ఆమె మెడలో ఉన్న మూడున్నర తులాల బంగారు పుస్తెలతాడును తెంచుకుపోయినట్టు ఒప్పుకున్నాడు. కాగా, నిందితుడు దొంగిలించిన పుస్తెలతాడును ఎన్‌జీఓస్ కాలనీలోని జ్యువెలరీ షాపులో విక్రయించేందుకు వచ్చి తచ్చాడుతుండగా పోలీసులకు అతడిపై అనుమానం వచ్చి విచారించగా అసలు విషయం బయటపడింది. రాజేశ్‌ను అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి బంగారు పుస్తెలతాడును స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో గంధోత్సవం


దర్గా వద్ద గంధం సమర్పిస్తున్న ముస్లింలు

ఆమనగల్లు: పట్టణంలో హజ్రత్ సయ్యద్ జలాలుద్దీన్ షావలి గంధోత్సవాన్ని మంగళవారం రాత్రి ముస్లిం నాయకులు, యువకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు సయ్యద్ ఖలీల్, మహ్మద్ మోజం, మహ్మద్ జహంగీర్‌ల ఇంటి నుంచి గంధోత్సవం బయలుదేరింది. అనంతరం స్థానిక పట్టణంలోని ప్రధాన వీధుల నుంచి గంధోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇమామ్ మౌలానా అబ్దుల్ వాహెర్ ఆధ్వర్యంలో ప్రత్యేక దువా, ప్రార్థనలు నిర్వహించి గంధాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ మసీదు కమిటీ అధ్యక్షుడు మహ్మద్ మాసూం, ఖాదర్‌ఖాద్రి, నాయకులు అలీబేగ్, బాబా షర్ఫుద్దీన్, చాంద్‌పాషా, అబ్దుల్ జబ్బార్, నయీం, జలాల్, షేక్ అహ్మద్, షఫి ఉల్లా, మహబుబ్ ఖురేష్, హమీద్, అలీం, అబ్బాస్, ఇస్మాయిల్, అబ్బు, జానీపాషా, నయీం పాల్గొన్నారు.

క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి కృషి

మలక్‌పేట: క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ అన్నారు. మలక్‌పేట నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి దిల్‌సుఖ్‌నగర్ బాప్టిస్టు చర్చిలో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. క్రైస్తవుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నదని దీపక్ జాన్ అన్నారు. హైదరాబాద్‌లో గ్రేవియార్డ్‌ల సమస్య తీవ్రంగా ఉందని, సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నియోజకవర్గాల వారీగా గ్రేవియార్డ్‌ల ఏర్పాటు కోసం కృషి చేస్తానని చెప్పారు. నిరుద్యోగ యువతకు కమ్యూనికేషన్ స్కిల్స్‌లో శిక్షణ ఇప్పించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్రోళ్ల అబ్రహం మాణిక్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి అనితా షబారాణి, కోశాధికారి శ్రీధర్‌రాజు, పాస్టర్లు బోడ సాల్మన్, శాంత్, యిర్మియా, క్రిష్టోఫర్, ప్రశాంత్, జాషువా, పురుషోత్తం పాల్గొన్నారు.


నియోజకవర్గ పాస్టర్లు, నాయకులతో కార్పొరేషన్ చైర్మన్ దీపక్‌జాన్

ఆకట్టుకున్న వీధి నాటకం


నక్కలపల్లిలో నాటక ప్రదర్శనలో పాల్గొన్న గౌరీ సతీశ్ తదితరులు

మొయినాబాద్‌రూరల్: కంప్యూటర్ యుగంలో గ్రామాల్లో నేటికీ వీధి నాటకాలతో ప్రజలను కనువిందు చేయడం ఎంతో అభినందనీయమని టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ అన్నారు. మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నిరంజన్‌గౌడ్ ఆధ్వర్యంలో భక్త మార్కండేయ విలాసం వీధి నాటకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నాటకాన్ని నేర్పించిన పంతులు మాసుల నర్సింహులు వివిధ వేషాధారణలు, మారుతీ మతిదేవి, మార్కండ మహా రుషి, శంకరుడు వివిధ వేషాల్లో నాటకాన్ని ప్రదర్శించారు. ఈ వీధి నాటకాన్ని చూడడానికి చుట్టు పక్కల గ్రామాల నుంచి వేలాది మంది తరలివచ్చి కనువిందు అయ్యారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు దర్శన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానయ్య, ఉపాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, శ్రీకాంత్, అంజయ్యగౌడ్, రాములు, రవి తదితరులు పాల్గొన్నారు.

దాహార్తి తీర్చేందుకు చలిపేంద్రాలు అవసరం


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్

మలక్‌పేట: వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతోగానో ఉపయోగపడతాయని మలక్‌పేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగం చంద్రశేఖర్ అన్నారు. మూసారంబాగ్ ఆంధ్రా నిలయం వద్ద విజయవాడ జాతీయ రహదారిపై రిందాకృప ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడుతూ.. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా పనిమీద బయటికి వచ్చే వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చలివేంద్రాలు ఏర్పాటు చేయడానికి మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు. 16 ఏళ్లుగా చలివేంద్రం ఏర్పాటు చేస్తున్న రిందాకృప నిర్వాహకులను ఇన్‌స్పెక్టర్ అభినందించారు. రిందాకృప ఫౌండర్ రూపాదేవి, రామకృష్ణ, రిందాకృప విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రచార వ్యూహాల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులు

- క్షేత్ర స్థాయిలో పార్టీ పరిస్థితిపై అంచనాలు

ఎల్‌బీనగర్: ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో క్షేత్ర స్థాయి పరిస్థితులపై ప్రధాన పార్టీల అభ్యర్థులు నియోజకవర్గ బాధ్యులతో చర్చిస్తున్నారు. పార్టీ పరిస్థితి ఎలా ఉంది.. తమ పార్టీ వారెవరైనా ఇతర పార్టీల వైపు చూస్తున్నారా...ప్రత్యర్థుల ప్రచారం ఎలా సాగుతోందని అభ్యర్థులు ఒక వైపు తమ పార్టీ నాయకులతో మంతనాలు చేస్తూనే.. మరోవైపు కార్యకర్తలు, వివిధ వర్గాల వారితో సమావేశమవుతూ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఇన్నాళ్లు సాగించిన ప్రచారం ఒక ఎత్తైతే.. ఇకపై మరింత జోరు పెంచాల్సి ఉండటంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు అన్ని అంశాలను పరిగణలోనికి తీసుకుంటూ ప్రచార వ్యూహాలను రూపొందించుకుంటున్నారు.

◆ ఆయా పార్టీ ముఖ్యనేతలను ఆహ్వానిస్తూ అభ్యర్థులు నియోజకవర్గంలో గత అసెంబ్లీలో వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నారు. పోలింగ్ కేంద్రాలలో బాధ్యులుగా ఉన్న కార్యకర్తలు హాజరయ్యే ఈ సమావేశంలో కీలకమైన విషయాల్ని వివరిస్తున్నారు. ప్రత్యర్థులకు దీటుగా ఎలా ముందుకు వెళ్లాలనే విషయాన్ని తెలియజెప్పడంతో పాటు రోజు వారీగా శ్రేణులకు ప్రచార కార్యాచరణను అందిస్తున్నారు. ముఖ్యంగా బీజేపీ, బీఆర్‌ఎస్ నాయకులు గతంలో నియమించినట్టు పోలింగ్ బూత్ వారీగా 100 మందికి ఇన్‌ఛార్జిగా ఒకరిని నియమించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించిన విధానాలను ఈసారి పక్కాగా ఆచరణలో పెడుతున్నారు.

హామీలతో ..

బీజేపీ, బీఆర్‌ఎస్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఇప్పటికే నియోజకవర్గంలో ఆత్మీయ సమావేశాలు, పార్కుల్లో మార్నింగ్ వాక్ వంటి కార్యక్రమాలు చేపట్టి ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు ఇప్పటికే పలుమార్లు నియోజకవర్గంలోని ప్రధాన నాయకులతో చర్చలు జరిపారు. తాము గెలిస్తే ప్రజలకేం చేస్తామో ప్రస్తావిస్తున్నారు. బీజేపీ అభ్యర్థి మాత్రం కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిని తమ ప్రచారానికి వాడుకుంటుండగా, కాంగ్రెస్ పార్టీ ఇటీవల చేసిన మేనిఫెస్టోను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోంది. బీఆర్‌ఎస్ అభ్యర్థి మాత్రం కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎత్తి చూపడాన్ని తమ ప్రధాన అస్త్రంగా మలుచుకుంటోంది.

బలాబలాలపై విశ్లేషణ..

ఏ పార్టీకి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎక్కువ ఓట్లు వచ్చాయి? అక్కడ మనకు వచ్చిన ఓట్లెన్ని ? అనే విషయంపై డివిజన్ల వారీగా ముఖ్య నేతలతో అభ్యర్థులు ప్రత్యక్ష సమీక్షలు నిర్వహించి బలాబలాలను విశ్లేషిస్తున్నారు. ఓట్లు రాబట్టేందుకు ఆయా పార్టీల అభ్యర్థులు నియోజకవర్గ ముఖ్యనేతలతో వ్యూహాలు రచిస్తున్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో మూడో స్థానానికి పరిమితమైన బీజేపీ ఈసారి ఎలాగైనా నియోజకవర్గంలో అత్యధిక ఓట్లు రాబట్టేందుకు ప్రయత్నాలు చేస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో జోష్ మీద ఉన్న బీఆర్‌ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల తర్వాత పలువురు ముఖ్యనేతలు కాంగ్రెస్‌లో చేరడంతో ఆ పార్టీ కాస్త బలహీన పడింది. కాంగ్రెస్ పార్టీలో జోష్ పెరిగింది. ఇదే తరహాలో బీజేపీ కూడా ఇతర పార్టీల నాయకులకు గాలం వేసే ప్రయత్నంలో ఉంది. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కాగానే.. అన్ని పార్టీల్లో ప్రచార వేగాన్ని పెంచే ప్రయత్నంలో తలమునకలయ్యారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9666021515 | 9912220363
9505507616 | 9912220365